బస్సు దోపిడి

టెంపోరావ్

ఫియట్ కారును ఆపి అతను కంపెనీ బోర్డువైపు చూశాడు. గోడపైన నేమ్ బోర్డు వుంది. ఎవరెస్టు డ్రయ్‌క్లీనర్స్, ఆటోమేటిక్ మిషన్ వాషింగ్! ఇరవై నాలుగ్గంటల్లో దుస్తులు ఉతికి, యిస్త్రీచేసి ఇవ్వబడును.

అతడు పక్క కూర్చున్న భార్యవంక చూశాడు.

"డార్లింగ్, ది రైట్ స్పాట్" అన్నాడతను.

"గెట్ గోయింగ్" అందామె.

వెనుక సీటుమీద ఐదేళ్ళ కూతురు కూర్చుని వుంది. కిటికీలోంచి ఆమె హుషారుగా బయటకు చూస్తోంది.

గేటు తలుపు తెరిచి వుంది. గేటు పక్కనే గూర్ఖా స్టూలుమీద కూర్చుని వున్నాడు. కారులో వున్న తెల్లవాడిని చూడగానే గూర్ఖా లేచి నిలబడి సలామ్‌చేశాడు.

"సాబ్, జాయియే!" అన్నాడు.

అతను కారును లోపలకు పోనిచ్చాడు. పెద్ద కాంపౌండ్. ఎదురుగా పెద్ద మేడ. పోర్టికోలో అతను

కారాపి దిగాడు.

"వస్తావా?" అన్నాడతను అంగ్లంలో భార్యవంక చూస్తూ.

"తొందరగా అవగొట్టి రండి" అందామె.

"నేనొస్తాను" అంది కూతురు.

"గివ్ కంపెనీ టు మమ్" అని ఒక పాకెట్ తీసుకుని అతడు వరండామీదకు నడిచాడు.

సాయిల్డ్ క్లోత్స్ కౌంటరు ముందుకు నడిచాడతను. అటువైపున్న యువతి అతడివంక నవ్వుతూ చూసింది.

"వెల్‌కమ్ సార్" అందామె.

పాకెట్‌ను అతను కౌంటరుమీద వుంచాడు.

"నాకివి తొందరగా కావాలి" అన్నాడతను.

పాకెట్ విప్పి ఆమె గుడ్డల్ని చూసింది. వివరంగా బిల్లురాసి అతడివైపు నవ్వుతూ చూసింది.

"మీ పేరూ, అడ్రెసూ చెప్పండి!"

"శోనాల్డు కాలగన్, 30, పామ్ స్ట్రీట్, లాస్టు బిల్డింగ్" అన్నాడతను.

అదంతా బిల్లుపైన రాసి ఆమె ఒరిజినల్ కాపీని చింపబోతూ ఆగింది.

"మీ యింటికి పంపమంటూరా?" అందామె.

"ఫైన్, పంపండి!"

హోమ్ డెలివరీ అని రాసి ఆమె ఒరిజినల్ బిల్లును అతడికిచ్చింది. అతడు బిల్లు చూశాడు. 35 రూపాయలు!

"నాట్ మచ్" అనుకున్నాడు లోలోపల.

"మీరు యింగ్లండ్‌నుంచి వస్తున్నారా?" అడిగింది ఆమె.

"యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా" అన్నా

డతను నవ్వుతూ.

"హేపీ టు సి యు" అందామె.

అతడామెతో కరచాలనం చేశాడు.

"టూరిస్టు?" అడిగిందామె.

"ఇండియా బాక్‌గ్రౌండులో ఒక నవల రాస్తున్నాను. రోజంతా రాస్తూ వుంటాను. నా భార్యా, కూతురూ కార్లో వున్నారు" అని అతడామె వంక చూశాడు.

పొట్టిగా, పచ్చగా బొమ్మలా వుందామె. నుదురు మీద ఎర్రటి బొట్టు.

"మీ పేరు?" అడిగాడతను.

"మేనక" అందామె నవ్వుతూ.

"ఫైన్ నేమ్! ఐ లవ్ ఇండియా! గొప్ప దేశం. ఇక్కడి ప్రజలు మాలాంటి విదేశీయుల్ని చాలా ప్రేమగా చూస్తారు. బై బై" అని అతడు బయటకు పరుగెత్తాడు.

స్టీరింగ్ వీల్ వెనక కూర్చుని వెనుతిరిగి అతను చూశాడు. టోనీ లేదు.

"తోటలో తిరుగుతోంది" అంది భార్య.

అతడు హార్న్ నొక్కాడు. పరుగెత్తూ టోనీ వచ్చి కార్లో కూర్చుంది.

"డాడ్, మమ్, లుక్ ఎట్ దిస్!" అర్చిందామె.

ఇద్దరూ వెనక్కు చూశారు. ఆమె చేతిలో జామి పండు వుంది.

"ఫైన్ ఫ్రూట్! యాపిల్లా వుంది" అర్చిందామె.

"ఎవరిచ్చారు?"

"మై ఇండియన్ ఫ్రెండ్" అందామె.

నవ్వుతూ అతడు కారును బయటకు పోనిచ్చాడు.

2

ఏర్ కండిషండ్ గదిలో సోఫాలో కూర్చుని అతడు స్కాచ్ విస్కీ తాగుతున్నాడు.

పొడుగ్గా, బలంగా వున్నాడు. పైకి దువ్విన క్రాపు. సన్నటి మీసాలు. కళ్ళు ఎర్రగా మెరుస్తున్నాయి. సోఫా పక్కనున్న బజ్జర్ అతడు నొక్కాడు.

ఒక యువతి గబగబా లోపలకు వచ్చింది. అతడి కెదురుగా నిలబడింది. అతడు టైము చూశాడు. పది దాటింది.

"ఎనీ న్యూస్, రీటా?"

"నో బాస్! వాళ్ళు తొమ్మిదింటికి బయల్దేరి వెళ్ళారు" అందామె.

"ఏ వార్తా మనకు రానంతకాలం అంతా సవ్యంగా సాగుతోందని మనం వూహించాలి" అన్నాడతను.

"వెల్ సెడ్!"

విశాలమైన ఆమె కళ్ళలోకి చూశాడతను. లైట్ బ్లూ నైలాక్స్ చీర ధరించింది. ఆమె శరీరం బంగారంలా మెరుస్తోంది.

"రీటా, యూ ఆర్ లవ్లీ!" అన్నాడతను.

బాస్ పొగిడేసరికి ఆమె వుప్పొంగిపోయింది. అతడంటే ఆమెకు చాలా భయం. అతడికి కోపంవస్తే అందరూ హడలిపోతారు. ఆ సమయంలో అతడి మొహం భయంకరంగా వుంటుంది.

అతడు ఖాళీ గ్లాసువైపు చూశాడు.

"విస్కీ పొయ్యి!"

ఆమె గ్లాసులో విస్కీపోసింది. ఇగ్లూ తెరిచి ఐస్ క్యూబ్స్ పడేసింది. కొద్దిగా సోడా పోసింది. అతడు

గ్లాసును అందుకున్నాడు. సగం పైన తాగి ఆమెవైపు చూశాడు.

"తలుపు లాక్ చేసిరా!"

ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది. మెల్లిగా వెళ్ళి ఆమె తలుపుకున్న గడియను వేసింది. వెనక్కి తిరిగొచ్చి అతడిముందు నిలబడింది.

ఆత్రంగా ఆమె కళ్ళు మెరుస్తున్నాయి. సోఫాలో అతను పక్కకు జరిగాడు. ఆమెను కూర్చోమన్నాడు. వినయంగా ఆమె కూర్చుంది.

తటాలున అతెడిచేయి ఆమె నడుమును చుట్టేసింది. క్షణకాలం ఆమె కళ్ళలోకి, ఎర్రటి పెదిమలకేసి చూశాడతను. పక్కకు వంగి ఆమెను ముద్దెట్టుకున్నాడు. ఆమె చేతులు అతడిని బలంగా చుట్టేశాయి.

"రీటా, యు ఆర్ స్వీట్!" అన్నాడతను.

ఆమె మాట్లాడలేదు. అతడి అప్యాయత ఆమెను మాట్లాడకుండా చేసింది. ఇంతవరకూ ఆమె భయపడే వ్యక్తి తనను దగ్గరకు లాక్కొని ముద్దాడాడు! ఇదొక కొత్త అనుభవం!

గ్లాసులోని విస్కీని తాగేశాడతను. కింగ్ సైజు సిగరెట్ వెలిగించి పొగ వదులూ ఆమెవంక చూశాడు.

"త్వరలో మనిద్దరం కాశ్మీర్ వెళ్దాం" అన్నాడు.

"ఎప్పుడు?"

"వీలు చూసుకొని."

అతడికేసి నవ్వుతూ చూసిందామె.

"బాస్, యింతవరకూ మీరు పిలిస్తే నేనెంతో భయపడేదాన్ని!"

"ఇప్పుడు భయం పోయిందా?" ప్రశ్నించాడతను

నవ్వుతూ.

ఆమె కనురెప్పలు చిట్లించింది. పొడుగాటి ఆమె జుత్తును నిమిరాడతను. కిలకిల నవ్వుతూ అతడి ఒళ్ళో పడిందామె.

"రీటా, నీకేం కావాలో కోరుకో!"

"ఎప్పుడూ నేను మీతో యిలాగే వుండాలి" అందామె మెల్లగా.

"వుంటావు, యిలాగే నా దగ్గరగా" అన్నాడతను.

నిమిషాలు గడుస్తున్నాయి. టైము పదకొండు దాటింది.

"రీటా, ఈ రాత్రి చాలా పనులున్నాయి. వెళ్ళి భోజనం చేద్దాం, పద" అన్నాడతను.

ఆమె లేచి నిలబడింది.

"రీటా, వెళ్ళి అన్నీ అమర్చమను! డిన్నర్ ముందు మరో పెగ్" అని గ్లాసులో విస్కీ పోసుకున్నాడు.

అతనివైపు చూసి నవ్వుతూ ఆమె హుషారుగా బయటకు నడిచింది.

అతడు గ్లాసులోని విస్కీని మెల్లిగా తాగాడు. సిగరెట్ వెలిగించి పొగ వదుల్తూ వెనక్కి వాలాడు.

అతడి మెదడులో ఆలోచనలు సాగుతున్నాయి. ఇంతవరకూ తను ఏం చేసినా నెగ్గుతూనే వుంది. ఈ అదృష్టం యింకా ఎంతకాలం వుంటుందో!

రీటా హుషారుగా గదిలోకొచ్చింది. "భోజనం సంగతి మర్చిపోయారా, బాస్?" ప్రశ్నించిందామె.

"లేదు, వస్తున్నా" అని లేచాడతను.

ఎదురుగా వున్న రీటాను అతడి చేతులు చుట్టేశాయి.

"మై డియర్ స్వీటీ!" అంటూ అతడామెను వుద్రే

కంతో ముద్దాడాడు.

"పదండి భోజనానికి" అందామె.

ఇద్దరూ డైనింగ్ గదివైపు అడుగులు వేశారు.

3

రాత్రి నాలుగు దాటింది. మరికొన్ని గంటల్లో తెల్ల వారుతుంది.

ఎత్తయిన కుర్చీలో అతడు కూర్చుని వున్నాడు. ఎదురుగా పదిమంది కుషన్డ్ కుర్చీల్లో కూర్చున్నారు. గదిలో ఫ్లోరసెంట్ ట్యూబులు ప్రకాశవంతంగా వెల్గు తున్నాయి.

అతడు క్షణకాలం ఎదురుగా కూర్చున్న వాళ్ళవైపు చూశాడు. రాయుడు, గజేంద్రన్, మస్తాన్, రాజు, పింటో, కణ్ణన్, గోపీ, చందర్, నాయుడు, రాజన్!

"బ్రదర్స్, అంతా మన ప్లాను ప్రకారం జరిగినందుకు సంతోషం. ఇవాళ మన అదృష్టం బాగుంది. రాత్రి పయనం చేసే బస్సులను దోచుకుంటే పెద్ద మొత్తాలు చేతికిరావు. కాని యివాళ మనకు ఐదు లక్షలు దొరికింది. ఇది గ్రాండ్ సక్సెస్! నా ప్లాన్ని సక్రమంగా నిర్వ హించిన మిమ్మల్ని అభినందిస్తున్నాను" అని ఆగాడతను.

జజర్ నొక్కాడు. మిస్ కామినీ వయ్యారంగా అడుగులేస్తూ లోపలకు వచ్చింది. "కామినీ, షేంపేన్!" అన్నాడతను.

ఆమె బొంగరంలా తిరుగుతూ వెళ్ళిపోయింది. అందరి కళ్ళూ ఆమెమీదే వున్నాయి. ఎర్రటి స్కర్టు, వైట్ జాకెట్ ధరించిందామె. బొడ్డు చుట్టూ రంగు పులుము కుంది.

కాస్సేపట్లో మరో వ్యక్తితో ఆమె గదిలోకొచ్చింది.

పదకొండు గ్లాసుల్లో షేంపేన్ పోసి, ఆమె వాటిని అందరికీ అందించింది.

అందరూ గ్లాసులను ఎత్తి పట్టుకున్నారు.

"చియర్స్ టు ఆల్!" అన్నాడు బాస్.

అందరూ "చియర్స్!" అన్నారు.

అందరూ షేంపేన్ తాగుతూ వుండిపోయారు. బాస్ సౌజ్ఞ గుర్తించి మిస్ కామినీ మళ్ళీ గ్లాసుల్లో షేంపేన్ పోసింది.

తన గ్లాసులో మూడోసారి షేంపేన్ పోస్తున్న కామినీవైపు రాయుడు ఆకలిగా చూస్తూ ఆమె బుగ్గను నిమిరాడు. ఆమె నవ్వుతూ పక్కకు జరిగింది.

"ఆడవాళ్ళతో ఆడే సమయం కాదిది!" అన్నాడు బాస్ రాయుడువంక కోపంగా చూస్తూ.

"సారీ, బాస్, క్షమించండి!" అన్నాడు రాయుడు.

"ఇవాళ మీకు ఏ ఆటంకాలైనా ఎదురయినాయా?" అడిగాడు బాస్.

ఎదురుగా కూర్చున్న వాళ్ళకు నాయకుడైన గజేంద్రన్ సూటిగా బాస్ వైపు చూశాడు.

గజేంద్రన్ పొడుగ్గా, లావుగా వుంటాడు. పేరుకుతగ్గ బలశాలి.

"పెద్దగా ఆటంకాలు లేవు. ఆ బస్సులో యిద్దరు యువకులు బెంగుళూరు వెళుతున్నారు. వాళ్ళ సూట్ కేసులో నాలుగు లక్షల రొఖ్ఖం వుంది. వాళ్ళు మమ్మల్ని ఎదిరించడానికి ప్రయత్నించారు. రెండు దెబ్బలుతిన్నాక వాళ్ళు నోరు మూసుకుని సూట్ కేసును మాకిచ్చేసారు. బస్సులో వున్న తతిమ్మావాళ్ళు ఏమీ అనలేదు. తారెత్తి పోతూ వున్నదంతా మాకిచ్చేశారు" అన్నాడు గజేంద్రన్.

"బాస్, కత్తిని చూసినా, పిస్టల్ని చూసినా మన ప్రజలు మాట్లాడరు. వినయంగా తలొంచి అంతా యిచ్చేస్తారు" అన్నాడు నాయుడు.

"భయం మనుషుల్ని లొంగ్ కొని బానిసల్ని చేస్తుంది" అన్నాడు బాస్.

పింటో సిగరెట్ పొగ పీల్చి వదుల్తూ బాస్ వైపు చూశాడు.

"బాస్, మీది చాలా గొప్ప బుర్ర! ఒక కార్లొంచి అందరం బస్సు ముందు దిగాం. పనవగానే అదే కారులో పారిపోయాం. కొంత దూరం వెళ్ళాక దుస్తులు మార్చుకుని రెండు కార్లలో సర్దుకుని పట్నానికొచ్చేశాం. కారు నంబర్లను మీరు చెప్పినట్లు మార్చేశాం" అన్నాడు పింటో.

"గుడ్ వర్క్! బస్సు ముందు ఆగిన కారు నంబరు ప్రయాణికులకు గుర్తుంటుంది. అందువలన నంబరు మార్చాలి! పదిమంది వుండే కారుకోసం పోలీసులు వెతుకుతారు. అందువలన వీలైనంత తొందరగా సర్దుకోవాలి" అన్నాడు బాస్.

ఐదు గంటలు దాటాక వాళ్ళ సమావేశం ముగిసింది. వారి గదులకు వాళ్ళు వెళ్ళిపోయారు అలసటతో.

4

హోటల్ గ్రీన్‌లాండ్‌లో తన గదిలో కూర్చుని డిటెక్టివ్ వాలి దినపత్రికను చదువుతున్నాడు. కొంచెం దూరంలో అద్దం ముందు నిలబడి గిరి గడ్డం గీసుకుంటున్నాడు.

బయటనుంచి ఎవరో తలుపుమీద తట్టారు.

"కమిన్" అన్నాడు వాలి.

ఇన్‌స్పెక్టర్ శంకరం నవ్వుతూ గదిలోకొచ్చి వాలికి నమస్కరించాడు.

"వాలిగారూ, పేపరు చూశారా?" అడిగాడతను.

"ఇప్పుడే చూస్తున్నాను" అన్నాడు వాలి.

"బస్సు డికాయిట్స్ గురించి చదివేరా?"

"చదివాను. శంకరం భాయ్, రాత్రి వెళ్ళే బస్సులను రెయిడ్ చేసి దొంగల ముఠా దోచుకుపోతూంటే మీరు ఏం చేస్తున్నారు?" అడిగాడు వాలి.

"వాలిగారూ, ఏం చెయ్యాలో తెలియడంలేదు. లక్షలాది ప్రజలు ఉద్యోగాలులేక, ఆకలికి బలై దొంగలుగా మారిపోతున్నారు" అన్నాడు యిన్‌స్పెక్టర్.

చుట్ట పొగ వదులుతూ వాలి యిన్‌స్పెక్టర్ వైపు చూశాడు. యిన్‌స్పెక్టర్ శంకరం సోఫాలో వొదిగి పోయినట్లు నిస్సహాయంగా కూర్చున్నాడు.

"శంకరం భాయ్, ఇటువైపు వెళ్ళే నైట్ బస్సులను చాలాకాలంనుంచి దొంగల ముఠా రెయిడ్ చేస్తూనే వుంది. ఈపాటికి పోలీసులు నైట్ బస్సులకు రక్షణ చేకూర్చి వుండవలసింది. అటువంటిదేమీ జరగకపోవడం శోచనీయం" అన్నాడు వాలి.

గడ్డం గీయడం ముగించి గిరి యిన్‌స్పెక్టర్ పక్కనే కూర్చున్నాడు.

"వాలిగారూ, నిన్న రాత్రి బస్ కండక్టర్ కోలార్ చేరాక పోలీసు రిపోర్టు యిచ్చాడు. దొంగల ముఠా కారులో మద్రాసువైపు వెళ్తోందని మాకు వార్త వచ్చింది. నేను జీప్‌లో ట్రంక్ రోడ్డుమీదకు వెళ్ళాను. కాని వాళ్ళు చెప్పిన నంబరున్న కారు కనపడలేదు.

దొంగల ముఠా పుంగనూర్ వైపు వెళ్ళి వుండొచ్చు అని భావిస్తూ, రెండు గంటలదాకా చూసి వెళ్ళిపోయాను."

"శంకరం భాయ్, నువ్వు ట్రంక్ రోడ్డుమీదవుండగా ఏ కార్లేనా మద్రాస్ వైపు వెళ్ళాయా?"

"ఒక ఫియట్, ఒక అంబాసిడర్, కొన్ని లారీలు వెళ్లాయి. దొంగల ముఠాలో పదిమందిపైన వున్నారని కోలార్ పోలీసులు మాకు చెప్పారు. ఫియట్ కారులో ఆరుగురు వున్నారు. అంబాసిడర్లో ఆరుగురున్నారు. ఆ కార్ల నంబర్లు వేరుగా వున్నాయి. అందువలన వాటిని ఆపి, చూసి పోనిచ్చాం" అన్నాడు యిన్స్పెక్టర్.

క్షణకాలం వాలి మాట్లాడలేదు. ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ ఉండిపోయాడు.

అమాంతంగా పడకకుర్చీలో లేచి కూర్చున్నాడు.

"శంకరం భాయ్, నీ కళ్ళను వాళ్ళు చాలా తెలివిగా కప్పారు. నిన్ను పప్పులో అడుగేయించారు!" అని వాలి గంభీరంగా నవ్వాడు.

ఇన్స్పెక్టర్ అర్థంకానట్లు వాలివైపు చూశాడు. వాలి మాటలు పూర్తిగా అవగాహనవక గిరి సతమత మవుతున్నాడు.

"చూడు, శంకరం! బస్సు దగ్గరకు వాళ్ళు అదే కార్లో పారిపోయినట్లు ప్రయాణీకులు చిత్రిస్తారు. కొంత దూరం వెళ్ళాక అక్కడున్న మరో కారులోకి కొందరు మారివుంటారు. రెండు కార్లూ వేరువేరుగా మద్రాస్ వైపు వెళ్ళుంటాయి!"

"గుడ్ హెవన్స్! అయితే కారు నెంబర్లు...."

"దొంగలు సరైన నంబరున్న కారును వాడ్తారా? నంబరు ప్లేటును మారుస్తారు" అన్నాడు వాలి.

"మీరు చెప్పినట్లు కావచ్చుసార్" ఒప్పుకున్నాడు యిన్‌స్పెక్టర్ శంకరం.

"నువ్వు చూసిన ఆ రెండు కార్ల నంబర్లూ రాసుకున్నావా?"

"రాసుకున్నాను, సార్."

"ఆ నంబరున్న కార్లు ఎవరివో కనుక్కున్నావా?"

"లేదు, సార్."

"శంకరం భాయ్, సాయంత్రం నేనూ గిరీ మద్రాస్‌కు బయల్దేరుతున్నాం. ఈ లోపల ఆ కార్ల నంబర్లను గురించి తెలుసుకో. అవి నకిలీ నంబర్లయితే ఆ కార్లలో వెళ్ళినవాళ్ళు దొంగలని మనం అనుకోవచ్చు" అన్నాడు వాలి.

"మీరు చెప్పింది విన్నాక నేనెలా మోసపోయానో నాకు తెలుస్తోంది. అంబాసిడర్ కారులోని వాళ్ళు అరవంలో మాట్లాడుకుంటున్నారు. ఫియట్ కారులోని వాళ్ళు కన్నడం భాషలో మాట్లాడ్డం విన్నాను. వాళ్ళిద్దర్కీ సంబంధముందని నేను అనుకోలేదు."

"శంకరం భాయ్, వీటినిబట్టి వాళ్ళు చాలా తెలివైన వాళ్ళని మనం అనుకోవాలి. ఒకే ముఠా రెండు భాగాలుగా విడిపోయి రెండు కార్లలో వెళ్ళిపోయారు. నిన్ను మోసగించడానికి భాషలు కూడా మార్చారు."

"వాలిగారూ, ఈ ట్రంక్‌రోడ్డు మీద యీ మధ్య చాల దోపిడీలు జరిగాయి. రాత్రి ప్రయాణమంటే ప్రజలకు భయం పట్టుకుంది. మరి కొంత కాలం యిలా సాగితే ఎవ్వరూ నైట్ బస్ ఎక్కరు. ప్రయివేట్ కార్లు రాత్రిళ్లు ప్రయాణం చేయడం యెప్పుడో మానేశాయి."

పడక కుర్చీలో వాలి వెనక్కి వాలాడు. ఆరిపోయిన చుట్టను లైటర్‌తో వెలిగించాడు.

"నిన్న రాత్రి వాళ్ళ బస్సును ఎక్కడ ఆపారు?"

"పల్మనేరు కోలార్ మధ్య, కొండ ప్రదేశంలో. దొంగలు పోగానే బస్సు ముందుకు కదిలింది. కోలార్ చేరగానే పోలీసు రిపోర్టు యిచ్చారు."

"ఎంత పోయింది?"

"నిన్న రాత్రి చాలా పోయిందట, సార్. ఐదారు లక్షలు ప్రయాణీకులు నష్టపోయారని పోలీసు యిన్‌స్పెక్టర్ చెప్పాడు. ఇద్దరు యువకులు సూటుకేసులో తీసుకు వెళుతున్న నాలుగు లక్షలు పోయిందట. బస్సు కండక్టర్ దగ్గర ఎక్కువగా డబ్బులేదు. ఈ దోపిడీ మూలంగా నష్టపోయింది ప్రజలు."

"సూటుకేసులో నాలుగు లక్షల రొఖ్ఖంగా ఆ యువకులు ఎందుకు పట్టుకెళుతున్నారు?"

"ఆ వివరాలు నేనడగలేదు."

"శంకరం భాయ్, కోలార్ ఇన్‌స్పెక్టర్‌కి ఫోన్ చేసి ఆ యువకుల పేర్లు, అడ్రెస్‌లు కనుక్కో! వాళ్ళతో నాకు పనుంది" అన్నాడు వాలి.

"ఈ దోపిడీతో వాళ్ళకు ఏదేనా సంబంధం వుందని అనుమానిస్తున్నారా?"

వాలి చిరునవ్వుతో యిన్‌స్పెక్టర్ వంక చూశాడు.

"శంకరం భాయ్, నీ భార్య కమల పోయాక నీ మెదడు ఆలోచించడం మానేసింది. కమల బతికున్నపుడు నువ్వు ఎంత వుషారుగా వుండేవాడివో జ్ఞాపకం తెచ్చుకో!"

ఇన్‌స్పెక్టర్ శంకరం రుమాలుతో కళ్ళు తుడుచు

కున్నాడు. గిరి ఆతని భుజంమీద చెయ్యి వేశాడు.

"వాలిగారు, ఆ రోజులు ఇంక రావు. మీరు అన్నది నిజమే. కమలతో నాలోని కొంత భాగం వెళ్ళిపోయింది. నీడలా జీవిస్తున్నాను" అన్నాడతను ఉద్రేకంతో.

వాలి సూటిగా అతడివంక చూశాడు. "నువ్వు పొర బడుతున్నావు. నీలోంచి కొంత భాగం కమలతో పోయిందని అనవసరంగా కృంగిపోతున్నావు. అది నిజం కాదు. తనలోని సగాన్ని నీలో వదిలి ఆమె వెళ్ళి పోయింది. అందువలన నువ్వు విచారంలో మునిగి జీవించ కూడదు. నీలో వున్న ఆమెను ఆనందపర్చాలి! అదే ఆమె కోరేది" అన్నాడు వాలి.

ఇన్స్పెక్టర్ శంకరం తలవంచి వాలికి నమస్క రించాడు.

"మీ మాటలు వింటూంటే కమల నిజంగా నాలో వుందనిపిస్తోంది."

ఇన్స్పెక్టర్ వాలివైపు చూశాడు.

"ఆ యువకుల పేర్లూ అడ్రెసూ కనుక్కొని మీకు చెప్తాను" అని శంకరం బయటకు పరుగెత్తాడు.

5

ఏర్ కండిషండ్ గదిలోని ఫ్లోరసెంట్ లైట్లు ప్రకాశ వంతంగా వెలుగుతున్నాయి.

అతడు ఎదురుగా కూర్చున్న పదిమంది వైపు చూశాడు. గదిలో నిశ్శబ్దంగా వుంది.

"బ్రదర్స్, ఈసారి పెద్దపెట్టున ఏదో చేయాలని నా ఆశ. ఇది పెద్ద పని. దీనిమూలంగా మన చేతిలోకి 50 లక్షలు రావచ్చు."

"బాస్, ఏమిటో చెప్పండి" అన్నాడు గజేంద్రన్.

"తొందరపడకండి! ఇటుపైన బస్సులవైపు మనం కొంతకాలందాకా వెళ్ళొద్దు. డిటెక్టివ్ వాలి మన్ని గురించి దర్యాప్తు చేస్తున్నారని నాకు వార్త వచ్చింది. ఆయన ప్రస్తుతం మద్రాసులో వున్నారు. మనం ఎంత జాగ్రత్తపడినా, ఏ తప్పులూ చేయకపోయినా వాలిగారు మన్నిగురించి పసిగట్టగలరు."

"బాస్, వాలిని మీరు ఓవర్ ఎస్టిమేట్ చేస్తున్నారు. ఆయన బుర్రకంటే మీ బుర్ర గొప్పది!" అన్నాడు పింటో.

అతడు విచిత్రంగా నవ్వాడు.

"శత్రువు తెలివిలేనివాడని నేనెన్నడూ అనుకోను. అందులోనే వుంది నా బలం. నాకు తెలిసినంతగా వాలిగార్ని గురించి మీకు తెలియదు. మనం అవులించకుండానే పేగులు లెక్కపెట్టగల్గిన వ్యక్తాయన."

బాస్ చెప్పినది విని అందరూ మౌనం దాల్చారు. అందరూ బాస్‌వైపు చూస్తూ కూర్చున్నారు.

"బ్రదర్స్, వెంకన్నరాజా పేరు మీరు విన్నారుగా?" ప్రశ్నించాడు బాస్.

"అతడి ఆస్తి యాభైకోట్లపైన వుంటుందని పత్రికల్లో చదివాను" అన్నాడు గజేంద్రన్.

"అతనే, కోటీశ్వరుడు. అతడి మొదటి భార్య సంతానం లేకుండా మరణించింది. అతడి రెండో భార్య ఒకమ్మాయిని కని చనిపోయింది. అటుపైన అతడు మళ్ళా పెళ్ళాడలేదు. ఆ అమ్మాయి వయసు యిప్పుడు పద్దెనిమిది సంవత్సరాలు వుంటుంది. ఆ అందాలరాశి పేరు కూడా మీరు పత్రికల్లో చూసుంటారు!"

"మిస్ ప్రమీల" అన్నాడు రాజన్.

"వెంకన్నరాజాకి యీ జీవితంలో సర్వస్వం ఆ కూతురే. ఆమెకోసం అతను ఏదేనా చేస్తాడు. ఆమెను వదిలి అతడు జీవించలేడు. నా ప్లాను మనుషులు సృష్టించుకునే ప్రేమబంధం మీద ఆధారపడింది."

అతడు ఆగాడు. క్షణకాలం అందర్నీ చూస్తూ వుండిపోయాడు.

"బ్రదర్స్ మనం ప్రమీలను ఎత్తుకుపోదాం!" అన్నాడతను బులెట్‌లా.

గదిలోని వాళ్ళు తృళ్ళిపడ్డారు.

"బాస్, వెంకన్న రాజా చాలా పేరున్న మనిషి. ప్రధానమంత్రి దగ్గరనుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిదాకా అతడికి తెలుసు. గవర్నర్లు, మేయర్లు అతడి స్నేహితులు. అతడి కూతుర్ని మనం ఎత్తుకుపోతే ఊరుకుంటాడా? దేశంలోని పోలీసులందరూ మనకోసం వెతుకుతారు" అన్నాడు గజేంద్రన్.

"గజేంద్రన్, కూతురిమీదుండే ప్రేమ అతడి నోరును నొక్కేస్తుంది. ఎందరో తెలిసినా యెవరి దగ్గరకూ అతను వెళ్ళడు. మనం అడిగింది చెల్లించి అతడు కూతుర్ని వెనక్కు రప్పించుకుంటాడు. అతడిని భయపెట్టి మనం డబ్బు తీసుకోవచ్చు. కోట్లమీద అసి వున్నవాడు యాభై లక్షల కోసం మన్ని ఎదిరించడు. తన కూతురు కోసం ఏదైనా యిస్తాడు."

"వాలిగారు యీ పట్నంలో వున్నారని మీరే అన్నారు. వాలిగారు రంగంలోకి దిగితే మనకు ప్రమాదముంటుందేమో!" అడిగాడు రాజా.

"రంగంలోకి వాలిగారు రారు. వెంకన్న రాజా ఆయన్ని పిలవడు. ఎవర్నేనా పిలిస్తే అతడి కూతురు

ఆపదలో వుంటుంది. ఒక్కొగానొక్క కూతురుకోసం వెంకన్న రాజా కళ్ళు మూసుకొని డబ్బు యిచ్చేస్తాడు" అన్నాడు బాస్.

"బాస్, మీ ప్లాను ఫలిస్తుందనే నమ్మకం నాకు పూర్తిగా వుంది. ఇంతవరకూ మీ ప్లాన్‌లు ఏవీ ఫెయిల్ కాలేదు. తతిమ్మా విషయాలు గురించి వివరంగా చెప్పండి" అన్నాడు గజేంద్రన్.

"ప్రమీలను ఎలా ఎత్తుకుపోవడం? ఈ విషయంమీద చెప్తాను. ఆమెను ఎవరో ఎత్తుకుపోయినట్లు పబ్లిసిటీ రాకుండా మనం జాగ్రత్తపడాలి. ఆమెను మనం ఎత్తుకు పోయిన విషయం వెంకన్నరాజాకు మాత్రం తెలియాలి."

"గుడ్ ఐడియా", అన్నాడు పింటో.

"ఇది జాగ్రత్తగా వినండి. ప్రమీల ప్రతిరోజూ ఆరింటికి యంగ్ లేడీస్ క్లబ్‌కు వెళుతుంది. కారును ఆమే నడుపుతుంది. సరిగ్గా 6-15కి ఆమె కారు డేవిల్స్ రోడ్డమ్మట వెళ్తూవుంటుది. ఆ రోడ్డు మీద ఆ సమయంలో యెవ్వరూ వుండరు. చాలామందికి ఆ రోడ్డమ్మట వెళ్ళడం భయం. ఆ రోడ్డుమీద ఆమె కారును ఆపాలి. మన మనిషి ఆమె కారులో ఎక్కాలి."

అందరివైపు చూస్తూ బాస్ ఆగాడు.

"ఆమె కారులో మన మనిషి ఎలా యెక్కడం? దీనికొక మంచి పద్ధతిని నేను ఆలోచించాను. మేనక ఆ రోడ్డుమీద కుంటుతూ నడుస్తూ వుంటుంది. వికలాంగుల మీద ఆమెకు ఎంతో అభిమానం. కారులో వాళ్ళను యెక్కించుకొని కావలసినచోట దింపుతూ వుంటుంది. కుంటుతున్న మేనకను ఆమె కారులో ఎక్కించుకుంటుంది. అటుపైన మన పని సులువుగా సాగిపోతుంది"

అన్నాడతను.

గదిలోని వాళ్ళందరూ తీవ్రంగా ఆలోచిస్తున్నారు. కారులో కెక్కిన మేనక, ఒక యువతి మరో యువతిని ఏం చేయగలదు?

"బ్రదర్స్ కారులో కూర్చున్న మేనక పిస్టల్ని ప్రమీలవైపు గురిపెట్టి తను చెప్పిన ప్రకారం కారును పోనీయమంటుంది. ప్రమీల ఆమె చెప్పినట్లే చేస్తుంది. ప్రమీల కారు ఐదు నిమషాల్లో బరోస్ రోడ్డుకు చేరు కుంటుంది. అక్కడ మన కారు వుంటుంది. తన కారు నుంచి ప్రమీల మన కార్లోకి మారుంది. మేనక ఆమె పక్కనే వుంటుంది. మన కార్లో ముగ్గురు మాత్రం వుంటారు. గజేంద్రన్, రాయుడు ప్రమీల, మేనకలతో మన కార్లో వెళ్ళిపోతారు. మస్తాను ప్రమీల కారులో మహాబలిపురంవైపు వెళ్తాడు. కారును అక్కడ వదిలేసి, బస్సులో అతడు తిరిగి వస్తాడు."

బాస్ ఆగాడు. అందరి చూపూ బాస్‌వైపు కేంద్రీ కృతమైంది.

"గజేంద్రన్ వున్న కారు యిక్కడకు రాదు. అది తిన్నగా 30, పామ్ స్ట్రీట్‌కు వెళుతుంది. పామ్ స్ట్రీట్ చివర 30 నంబర్ బిల్డింగ్ వుంది. అందులో రోనాల్డు కాలగన్ అనే అమెరికన్ ఉంటున్నాడు. అతడికి భార్యా, కూతురూ వున్నారు. బిల్డింగ్ చుట్టూ కాం పౌండు వాల్ వుంది. ప్రమీల అక్కడ ఉంటుంది."

"అదెలా సాధ్యం, బాస్? రోనాల్డు కాలగన్ తనింట్లో వాళ్ళను వుంచుకోక పోవచ్చు!" అన్నాడు మస్తాన్.

బాస్ గంభీరంగా నవ్వాడు.

"బ్రదర్స్, పనసకాయను కోసేకత్తి గుమ్మడికాయను కూడా కోయగలదు. ప్రమీలవున్న మన కారు అక్కడకు చేరుకునే ముందే రాజన్, గోపీ రోనాల్డు కాలగన్ యింటికి వెళ్తారు. ఆ ఇంట్లో వుండే ముగ్గుర్నీ ఒక గదిలో బంధిస్తారు. అమెరికానుంచి ఇంతదూరం వచ్చిన కాలగన్ భయపడి రాజన్, గోపీ చెప్పినట్లు చేస్తాడు. అలా చేయకపోతే ముగ్గురూ ఇండియాలో చావవలసివస్తుంది. బాగుందా?"

"టెర్రిఫిక్" అన్నాడు పింటో.

"ఫన్‌టాస్టిక్ ప్లాన్" అన్నాడు గజేంద్రన్.

"ప్రమీల ఆ యింట్లో చేరుకున్నాక నేను అక్కడికి వస్తాను. వెంకన్న రాజానుంచి డబ్బు కలెక్టు చేయడానికి నేనొక కొత్త పద్ధతి ఆలోచించాను. రోనాల్డు కాలగన్ యింటికి నేనొచ్చాక అదేమిటో మీకు తెలుస్తుంది. దీనితో యీ సమావేశం ముగిసింది" అన్నాడు బాస్.

6

సరిగ్గా ఆరింటికి రాజన్, గోపీ కార్లోంచి రోనాల్డు కాలగన్ యింటిముందు దిగారు.

ముందు తలుపు మూసివుంది. రాజన్ తలుపుమీద తట్టాడు. తలుపు తెరవబడింది. రోనాల్డు భార్య మేరీ వాళ్ళకెదురుగా నిలబడింది. "ఎవరు మీరు? ఏం కావాలి?" అందామె నవ్వుతూ.

రాజన్ పిస్టల్ తీసి ఆమె వైపు గురిపెట్టాడు. "వెనక్కి పద! మమ్మల్ని ఎదిరించడానికి ప్రయత్నిస్తే అమెరికా వెళ్ళవు!" అరిచాడు రాజన్.

పొడుగ్గా లావుగా నల్లగా వున్న రాజన్ వైపు ఆమె భయంతో చూసింది.

"రోనాల్డు ఎక్కడ?"

"పక్క గదిలో రాసుకుంటున్నారు" అందామె.

"మీ కూతురెక్కడ?"

"తండ్రి గదిలో వుంది. బొమ్మలతో ఆడుకుంటోంది."

"ఫైన్, అదే గదిలోకి నువ్వూ పద!" గద్దించాడు రాజన్.

"రాసుకునేటప్పుడు డిస్టర్బ్ చేస్తే నా భర్తకు కోపం వస్తుంది. మీకేం కావాలో నాతో చెప్పండి!"

"ఆ గదిలోకి పద!" అర్చాడు రాజన్.

అతడివైపు ఆమె క్షణకాలం చూసింది. ఈ గూండాతో వాదించి లాభంలేదని ఆమె గ్రహించింది. మౌనంగా భర్త గదివైపు అడుగులు వేసింది. వెనకనే రాజన్, గోపీ వెళ్ళారు.

మెల్లగా ఆమె తలుపును తట్టింది.

"ఎవరు?" అడిగాడు రోనాల్డు లోపలనుంచి.

"నేను, డార్లింగ్! నీకోసం యిద్దరు వ్యక్తులు వచ్చారు!" అందామె.

"వాళ్ళనిప్పుడు చూడలేను. 8-30కి రమ్మను" జవాబిచ్చాడతను.

పిస్టల్ కొనను రాజన్ ఆమె మెడమీద పెట్టాడు.

"వెంటనే తలుపు తీయమను!" అన్నాడు రాజన్.

ఆమె గాభరాగా తలుపును తట్టింది. తలుపు తెరిచి భార్య వెనక నిలబడిన వాళ్ళవైపు అతను చూశాడు. కోపంగా వాళ్ళవైపు వెళ్ళాడు.

"పొండి బయటకు! గెటవుట్!" అర్చాడు.

రాజన్ పిస్టల్ని అతడివైపు గురిపెట్టాడు. "మిస్టర్, చేతులెత్తి నిలబడు! పిచ్చివేషాలు వేస్తే బుర్ర పగుల్తుంది!"

అన్నాడు రాజన్.

చేతులెత్తి రోనాల్డు వాళ్ళవైపు చూసి నవ్వాడు.

"బ్రదర్స్, నేను విదేశీయుడిని. ప్రేమతో మీ దేశం వచ్చాను. ఇది గాంధీ పుట్టిన దేశం. ఇక్కడ ప్రశాంతంగా వుండొచ్చని కుటుంబంతో సహా వచ్చాను. ఈ దేశంలో దుష్టులు వుంటారని నేననుకోలేదు. ఇదొక గొప్ప దేశమని, స్వర్గంలా వుంటుందని వచ్చాను."

రోనాల్డు ఆగాడు. తన మాటల ప్రభావం ఎలా వుందో కనుక్కోవాలని వాళ్ళ మొహాలవైపు చూశాడు. మొద్దు మొహాలు!

"మిస్టర్ రోనాల్డు, నువ్వు వెళ్ళి ఆ గదిలో వుండు. నీ భార్యా, కూతురూ అక్కడే వున్నారు. నీకు యే ప్రమాదం రాదు" అన్నాడు రాజన్.

"ఎంతసేపు అలా వుండాలి?"

"అది మాకు తెలియదు. అదంతా మా బాస్ వచ్చి నీతో మాట్లాడతారు."

రోనాల్డు కాలగగ్ లోపలకు వెళ్ళాడు. రాజన్ గదిలోకి వెళ్ళి నలువైలా చూశాడు. టెలిఫోన్ లేదు. స్టీల్ రాక్స్‌లో పుస్తకాలున్నాయి. టేబుల్స్ కొన్ని కుర్చీలు వున్నాయి.

తల్లి పక్కనే టోనీ భయంతో నిలబడింది. "మమ్మీ ఎవరు వాళ్ళు?" అడిగింది.

"ఫ్రెండ్స్" అన్నాడు గోపీ.

రాజన్, గోపీ బయటకొచ్చారు. తలుపు మూసి, బయట తాళం వేశారు. హాల్లోకి వుషారుగా నడిచారు.

విశాలమైన హాలు.

"నువ్వు పైకివెళ్ళి చూసిరా! నేను కింద గదులను

చూస్తాను. వాళ్లు ముగ్గురూ తప్ప మరెవరూ యింట్లో వుండకూడదు" అన్నాడు రాజన్.

గోపీ మెట్లమ్మట పైకి పరుగెత్తాడు. రాజన్ తతిమ్మా గదులను చూస్తూ లోపలకు కదిలాడు.

కాస్సేపట్లో యిద్దరూ హాల్లోకి తిరిగి వచ్చారు.

"పై గదులు లాక్ చేయబడి వున్నాయి. వీళ్ళు కింద భాగంలో మాత్రం వుంటున్నారనుకుంటాను" అన్నాడు గోపీ.

రాజన్ మెల్లిగా ఫోన్ దగ్గరకు వెళ్లాడు. గ్లవ్స్ వేసుకుని రిసీవర్ ఎత్తి నంబరు తిప్పాడు. అటువైపు కంఠం వినపడగానే తన నంబరు చెప్పాడు.

"నేనే! అంతా ఎలా వుంది?"

"ఫైన్, బాస్."

"మీరు అక్కడే వుండండి. వాళ్ళు వచ్చాక నాకు ఫోన్ చేయండి."

"అలాగే."

రాజన్ రిసీవర్ని పెట్టేశాడు. నలువైపులా చూశాడు. టేబుల్ మీదున్న బాటిల్ని చూసి అటువైపు వెళ్లాడు. అమెరికన్ విస్కీ!

"లెటస్ డ్రింక్" అన్నాడు రాజన్.

7

వెంకన్న రాజా కూతురువైపు చూశాడు. "క్లబ్ కేనా?" అడిగాడు.

"అవును డాడీ" అందామె.

"డ్రయివర్ని తీసుకెళ్ళకూడదు?"

"వద్దు డాడీ! డ్రయివర్ కారును నడుపుతూంటే నాకు భయంగా ఉంటుంది. ఐ లైక్ టు గో ఎలోన్"

అందామె.

"పాపా, యెనిమిది లోపల వచ్చేయి. నువ్వు వస్తే గాని నేను భోజనం చెయ్యను" అన్నాడతను.

ఆమె తండ్రివైపు చూసింది.

"డాడీ, నాకోసం యెదురు చూస్తూ మీరు కూర్చోవద్దు. మీకు ఆకలివేసినప్పుడు భోజనం చేయండి" అందామె.

"నువ్వు నా ప్రక్కనుంటేగాని నాకు ఆకలివేయదు."

ఆమె తండ్రిని బుగ్గమీద ముద్దెట్టుకుంది. "యెనిమిది లోపల వస్తాను, డాడీ" అందామె.

వెంకన్నరాజా టైమ్ చూశాడు. సరిగ్గా ఆరయింది. వరండామీద నిలబడి టొయోటో కారులో వెళుతున్న కూతుర్కి అతడు బైబై చెప్పాడు.

హుషారుగా ఆమె కారును పోనిస్తోంది. చల్లగాలి వీస్తోంది. ఇంకా చీకటి పడలేదు. కాని షాపులోని లైట్లు వెలుగుతున్నాయి.

డెవిల్స్ స్ట్రీటమ్మట కారు వెళ్తోంది. జనసంచారంలేని స్ట్రీట్!

రోడ్డు వారగా కుంటుతూ నడుస్తూన్న యువతిమీదకు ఆమె చూపు వెళ్ళింది. కుంటుతూ ఆమె యెక్కడకు వెళ్తోందో!

కుంటుతూ నడుస్తూన్న యువతి కారువైపు చూసింది. ఆపమని సౌజ్ఞ చేసింది. ఆమె వెంటనే కారు ఆపింది.

"ఎక్కడికి కెళ్ళాలి?" అడిగిందామె.

"వచ్చే టర్నింగ్‌లో నన్ను దింపేయండి" అంది మేనక.

"గటిన్" అంది ప్రమీల.

ముందు సీటుమీద కూర్చుని మేనక తలుపు మూసింది.

"ఐ యామ్ లక్ష్మీ! అమ్మకు ఒంట్లో బాగాలేదు. డాక్టర్ కోసం వెళుతున్నాను" అంది మేనక.

"డాక్టర్ యింటి దగ్గర నిన్ను దింపుతాను" అంది ప్రమీల.

"అంత శ్రమ మీ కెందుకు? పై టర్నింగులో దింపేయండి. నేను నడిచి వెళ్తాను."

"నీ యిష్టం" అంది ప్రమీల.

కారు వేగంగా వెళ్తోంది. తటాలున మేనక పిస్టల్ని పైకితీసింది. ప్రమీలవైపు గురిపెట్టింది.

"మిస్ ప్రమీలా, నేను చెప్పినట్లు కార్ను పోనీ! లేకపోతే నీ తల పగిలి ముక్కలవుతుంది" అర్చిందామె.

తన వైపు గురిపెట్టబడిన పిస్టల్ వంక ప్రమీల భయంతో చూసింది.

"నీకేం కావాలి? డబ్బా?" అడిగింది ప్రమీల.

"మాట్లాడకు! కారును బరోస్ రోడ్డువైపు పోనీ!" అంది మేనక.

కాస్సేపట్లో కారు బరోస్ రోడ్డమ్మట వెళ్తోంది.

"ఇంకా ఎంత దూరం వెళ్ళాలి?"అడిగింది ప్రమీల.

"షటప్ అండ్ కీప్ మూవింగ్" అర్చింది మేనక.

ధనవంతులంటే మేనక్కి పరమ అసహ్యం. ముందున్న ఫియట్ కారును చూసి, మేనక "స్టాప్!" అంది.

కారు ఆగింది.

"కిందకు దిగు!" అంది మేనక.

ప్రమీల దిగింది. వెనకనే దిగింది మేనక "వెళ్ళి ఆ కార్లో కూర్చో!" అంది మేనక.

ప్రమీల మాట్లాడకుండా ఫియట్ కారులో వెనక

సీట్ మీద కూర్చుంది. ఆమె పక్కనే మేనక చతికిల బడింది. రాయుడు, గజేంద్రన్ ముందు సీట్లో వున్నారు.

మస్తాన్ కారు బయటనుంచి ప్రమీలవంక చూశాడు.

"నీ కార్ కీ!" అన్నాడు మస్తాన్.

"ఎందుకు?" అంది ప్రమీల.

"ప్రశ్నలు అడక్కు! చెప్పింది చెయ్యి!" అర్చింది మేనక.

మారుమాట్లాడకుండా ప్రమీల కారు కీని మస్తాన్‌కి యిచ్చింది. సమీపంలో వున్న టొయోటా కారువైపు మస్తాన్ వెళ్ళాడు.

రాయుడు ఫియట్ పోనిచ్చాడు.

"నన్ను ఎక్కడకు తీసుకెళ్తున్నారు?" అడిగింది ప్రమీల.

"కాస్సేపట్లో నీకు తెలుస్తుంది" అంది మేనక.

"ఎనిమిది లోపల నేను యింటికి వెళ్ళాలి. నేను యింటికి వెళ్తేగాని డాడీ భోజనం చేయడు. మీకు డబ్బు కావలిస్తే చెప్పండి! నాన్నకు ఫోన్ చేసి యివ్వమంటాను" అందామె.

"మాకేం కావాలో త్వరలో నీకు తెలుస్తుంది" అంది మేనక.

"మీరు ఎంత అడిగినా నాన్న యిస్తాడు. నన్ను మీరు వదిలేయొచ్చు" అందామె.

"నోరు మూసుకుని కూర్చో! వసపిట్టలా వాగకు!" అర్చింది మేనక.

గేటుదాటి 30 నంబర్ కాంపౌండులోకి ఫియట్ కారు దూసుకుపోయింది. ఇంటిముందు కారు ఆగింది.

రాజన్, గోపీ కారువైపు పరుగెత్తుకొచ్చారు.

గజేంద్రన్ కిందకు దూకాడు.

"మిస్ ప్రమీలా, కిందకు దిగు! మేం చెప్పినట్లుచేస్తే నీకు ఏ ఆపదా రాదు" అన్నాడతను గంభీరంగా.

8

అతడు గదిలో పచార్లు చేస్తున్నాడు. అప్పుడప్పుడు టైము చూస్తున్నాడు.

రీటా పొడుగాటి సోఫాలో వెల్లకిలా పడుకుంది. టీపాయిమీదున్న గ్లాసులోని స్కాచ్ విస్కీని పూర్తిగా తాగేసి అతడామె పక్కనే కూర్చున్నాడు.

ఎర్రటి ఆమె పెదిమలను ఆత్రంగా ముద్దెట్టుకున్నాడు.

టెలిఫోన్ మ్రోగింది. వెళ్ళి అతను రిసీవర్ని అందుకున్నాడు.

"హాలో!" అన్నాడు.

"నంబర్ 1 రిపోర్టింగ్, బాస్."

"ఎలా వుంది?"

"మేం అందరం 30లో వున్నాం."

"ఫైన్! నేను అరగంటలో వస్తున్నాను."

అతడు రిసీవర్ని పెట్టేశాడు. సోఫాలో పడుకున్న రీటా లేచింది. ఆమెను ఆప్యాయంగా కౌగలించుకున్నాడు.

"రీటా, నేను అలా వెళ్ళివస్తాను. నువ్వు యిక్కడే వుండు" అన్నాడతను.

"అలాగే" అందామె.

అతడు బయటకు వేగంగా నడిచాడు. అంబాసిడర్ కారులో ఎక్కాడు. సిగరెట్ వెలిగించి, పొగ పీల్చి వదుల్తూ కారును గేటువైపు పోనిచ్చాడు.

మద్రాసో రోడ్డువారగా వున్న ఒక టెలిఫోన్ బూత్

పక్కన కారాపి దిగాడు. ఇటూ, అటూ చూశాడు. సమీపంలో ఎవ్వరూ లేరు. అతడు లోపలకు వెళ్ళి గ్లాస్ డోర్ మూశాడు.

రిసీవర్ చేతిలోకి తీసుకుని ఒక నంబరు తిప్పాడు. అరరూపాయి కాసు బిల్లులో పడేశాడు.

"హాలో, వెంకన్నరాజాగారి భవనం" అందో స్త్రీ కంఠం.

"ఆయనతో మాట్లాడాలి."

"మీ పేరు?"

"నేనెవరో ఆయనకు తెలియదు కాని ముఖ్యమైన విషయంమీద మాట్లాడాలి."

"ఆ య న తో చెప్తాను. తర్వాత మళ్ళా ఫోన్ చేయండి."

"మళ్ళా ఫోన్ చేయను. నాతో యిప్పుడు మాట్లాడి తీరాలి! లేకపోతే నీ ఉద్యోగం వూడుతుంది."

"వుండండి, కనెక్షన్ యిస్తాను."

కాస్సేపట్లో కనెక్షన్ వచ్చింది.

"వెంకన్నరాజా స్పీకింగ్!"

"మిస్టర్ రాజా, నీ కూతురు మా దగ్గర క్షేమంగా వుంది. ఆమె గురించి బెంగ పెట్టుకోవద్దు. ఆమె గురించి డిటెక్టివ్ లతో, పోలీసులతో మాట్లాడకు! అటువంటి దేదైనా నువ్వుచేస్తే ఆమెను నరికి ఆ ముక్కల్ని నీకు పంపిస్తాం" అన్నాడతను.

"నేనెవరికీ చెప్పను. నా కూతుర్ని జాగ్రత్తగా చూడండి. మీకు యెంత కావాలి, దాన్ని వదిలిపెట్ట డానికి?"

పని తొందరగా ముగిసేటట్టువుంది అనుకున్నాడు

బాస్. డబ్బు పెంచడం మంచిది!

"కోటి రూపాయలు!"

"ఎలా యివ్వాలి?"

"తర్వాత ఫోన్ చేసి చెప్తాను" అని అతడా రిసీవర్ని పెట్టేశాడు.

బూత్‌లోంచి బయటకొచ్చి కారెక్కాడు. టైము చూశాడు. ఏడు అయింది. పనులు చాలా వేగంగా సాగి పోతున్నాయి. వెంకన్నరాజా ఎంతైనా యివ్వడానికి రెడీగా వున్నాడు.

అతడు కారును పోనిచ్చాడు. పదినిమిషాల్లో కారు కాలగన్ యింటిముందు ఆగింది.

గజేంద్రన్ కారు దగ్గరకు వచ్చాడు.

"కాలగన్, భార్య, కూతురు ఒక గదిలో వున్నారు. ప్రమీలను మరో గదిలో వుంచాం. మేనక అక్కడ కాపలా వుంది. రాజన్, గోపీ కాంపౌండులో గస్తీ తిరుగుతున్నారు. రాయుడు లోపలున్నాడు" అన్నాడు గజేంద్రన్.

"ఫైన్! కోనాల్లు కాలగన్‌తో రహస్యంగా మాట్లాడాలి" అన్నాడు బాస్.

"హాల్లో మీరు మాట్లాడొచ్చు. అతడిని అక్కడకు తీసుకువస్తాం."

"ఫైన్" అన్నాడు బాస్.

9

విశాలమైన హాల్లో యిరవై సోఫాలున్నాయి. గోడలకు చక్కటి ఆయిల్ పెయింటింగ్స్ అమర్చబడ్డాయి. ఫ్లోరసెంట్ ట్యూబులు వెలుగుతున్నాయి.

వెంకన్నరాజా ఎదురుగా వాలి, గిరి సోఫాలో

కూర్చున్నారు.

విచారవదనంతో వున్నాడు రాజా.

"రాజా భాయ్, ఈ మాత్రానికే అంతలా అయి పోవాలా? నువ్వు భయపడకు! అంతా వివరంగా చెప్పు!" అన్నాడు వాలి.

"మీరు నాకు హామీ యివ్వాలి, నా కూతురు ఇంటికి తిరిగివచ్చినదాకా ఏమీ చెయ్యనని" అన్నాడతను.

"అమ్మాయికి ప్రమాదం రాకుండా చూస్తాను" అన్నాడు వాలి.

"ఆమె వాళ్ళచేతుల్లో వుంది. వాళ్ళు ఏం చేస్తారో ఎవరకి తెలుసు?"

"నాకు తెలుసు! డబ్బుకోసం వాళ్ళు నీ కూతుర్ని ఎత్తుకుపోయారు. ఆమెను జాగ్రత్తగా చూస్తారు. ఆమె కేదయినా ప్రమాదం వస్తే నువ్వు తెగించి వాళ్ళ రక్తం కోసం వేటాడతానని వాళ్ళకు తెలుసు" అన్నాడు వాలి.

"సరిగ్గా ఆరింటికి అమ్మాయి ప్రమీల క్లబ్ కు తన టొయోటో కారులో వెళ్ళింది. తర్వాత అతడు ఫోన్ చేశాడు. ఆమెను వదిలిపెట్టడానికి కోటి రూపాయలు కావాలన్నాడు. డబ్బు ఎలా యివ్వవలసిందీ మళ్ళా ఫోన్ చేసి చెప్తానన్నాడు."

చుట్ట పొగ వదుల్తూ వాలి ఆలోచిస్తున్నాడు.

"ఈ విషయం మరెవరికి తెలుసు?"

"నాకు తప్ప మరెవ్వరికీ తెలియదు. నా సెక్రెటరీ నాన్సీకి నేనింకా చెప్పలేదు."

"ఎవ్వరికీ చెప్పకు!" అన్నాడు వాలి.

"టొయోటో కారు నంబరెంత?"

వెంకన్నరాజా చెప్పాడు. గిరి నంబర్ని రాసు

న్నాడు. ప్రమీల ఫోటోను అతడు వాలికిచ్చాడు.

వాలి ఫోటోను పరీక్షగా చూసి పక్కనున్నన్న గిరికి యిచ్చాడు.

"రాజాభాయ్, నేను నా హోటల్‌కి వెళ్ళి ఇక్కడకు పదేపదే వస్తూంటే వాళ్ళు గమనించవచ్చు. అందువలన నేనిక్కడే వుంటాను. ఇక్కడుండి చేయవలసింది చేస్తాను."

"వాలిగారూ, అమ్మాయి ఇంటికొచ్చిందాకా మీరు ఏమీ చేయొద్దు. వాళ్ళను గురించి మీకు ప్రమీల వివరంగా చెప్తుంది. అటుపైన మీరు వాళ్ళను పట్టుకోడానికి ప్రయత్నించండి."

"చూద్దాం" అన్నాడు వాలి క్లుప్తంగా.

వెంకన్నా రాజా స్వయంగా వాలినీ, గిరినీ కింద భాగంలో వున్న గెస్టు రూమ్‌లోకి తీసుకువెళ్ళాడు.

విశాలమైన పడగది. యటాచడ్ బాత్‌రూమ్ వుంది.

"వాలిగారూ, మీకు ఏం కావలసినా బజర్ నొక్కండి. నాయర్ కుర్రాడు వస్తాడు. అతడు అంతా చూస్తాడు" అన్నాడతను.

"గుడ్" అన్నాడు వాలి.

వెంకన్నరాజా వెళ్ళిపోయాడు. పడక కుర్చీలో వాలి కూర్చున్నాడు. గిరివైపు సూటిగా చూశాడు.

"గిరీ, అమ్మాయి వెళ్ళిన కారు ఏమైంది? కారును అనేకమంది చూస్తారు. వాళ్ళు ఆమెను మరో కారులో తీసుకుపోయి వుండొచ్చు. నువ్వు వెంటనే వెళ్ళు. అమ్మాయి కారు కోసం వెతుకు!"

"ఎక్కడ వెతకను?"

"పట్నమంతా గాలించు! ఎక్కడో ఆ కారును

వదిలేసివుంటారు. యిన్స్పెక్టర్ నాయర్ని కల్సుకో! ప్రమీలను ఎత్తుకుపోయిన విషయం చెప్పకుండా నువ్వు వ్యవహరించాలి."

"అలాగ్గే సార్."

"ఏదేనా తెలిస్తే వెంటనే ఫోన్ చేసి నాకు చెప్పు!" అన్నాడు వాలి.

గిరి కదలబోయాడు.

"మన కారులో వెళ్ళొద్దు. రాజా దగ్గర చాలా కార్లు వున్నాయి. ఏదో కారు తీసుకో" అన్నాడు వాలి.

10

బాస్ హాల్లో సోఫాలో కూర్చున్నాడు. కాస్సేపట్లో కోనాల్డు కాలగన్ అతడి ముందుకు వచ్చాడు.

"కూర్చోండి, మిష్టర్ కోనాల్డు" అన్నాడు బాస్.

కోనాల్డు సోఫాలో కూర్చున్నాడు. అతడిని తీసుకొచ్చిన గజేంద్రన్ వెళ్ళిపోయాడు.

"మిష్టర్, ఏమిటిదంతా?" అడిగాడు కాలగన్.

బాస్ అతడివైపు సూటిగా చూశాడు.

"మీరు భయపడవలసిన అవసరంలేదు. మీరు మాకు చిన్న సహాయం చెయ్యాలి. అటువైన మేం వెళ్ళిపోతాం. మీరు మీ రాతపని చూసుకోవచ్చు!"

"ఏమిటది?"

"ఒకమ్మాయిని ఎత్తుకొచ్చి, యిక్కడ వుంచాం. ఆమె తండ్రి కోటీశ్వరుడు. అతడు డబ్బు యివ్వడానికి సిద్ధంగా వున్నాడు. మీరు వెళ్ళి ఆ డబ్బు తెచ్చి నాకు అందజేయాలి."

"నేను క్రిమినల్ని కాను!" అర్చాడు కాలగన్.

"నేను చెప్పిన పని చేయడానికి మీరు క్రిమినల్ అవ

నక్కర లేదు. తను దొంగిలించిన డబ్బును ఒక దొంగ పోరుగూరులో వున్న భార్యకు మనియార్డరు చేస్తాడు. పోస్టుమన్ ఆ డబ్బును యింటికి తీసుకెళ్ళి అందజేస్తాడు. మీరు చేయవలసింది పోస్టుమన్ పని."

"అది నేను చేయకపోతే?"

బాస్ మెల్లిగా నవ్వాడు.

"అమెరికా వదిలి మీరు చాలా దూరం వచ్చారు. భార్యా, కూతురూ మీతో వచ్చారు. క్షేమంగా తిరిగి అమెరికాకు వెళ్ళాలని మీరు ఆశిస్తున్నారుగా?"

"అఫ్ కోర్స్!"

"నేను చెప్పింది చెయ్యకపోతే అది జరగదు. నా మనుషులు చాలా చెడ్డవాళ్ళు. మీ భార్యనూ, కూతుర్నీ కూడా రేప్ చేసి, చిత్రవధ చేస్తారు!"

రోనాల్డు కాలగన్ కొంతసేపు నిశ్శబ్దంగా వుండి పోయాడు. కోపంతో లేచాడు.

"నేనొక డర్టీ కంట్రీకి వచ్చాను!"

"మిస్టర్ రోనాల్డు, మా దేశం డర్టీ కంట్రీ కాదు. మీ దేశంలో కూడా నాలాంటి నేరస్థులు వున్నారు. అన్ని దేశాల్లోనూ వుంటారు!"

"నేను డబ్బు తెచ్చి మీకిస్తే పోలీసులు తర్వాత నన్ను అరస్టు చేస్తారు."

"ఈ విషయం పోలీసులుదాకా వెళ్ళదు. ఒకవేళ మీరు భయపడేటట్లు జరిగితే బలాత్కారంగా ఆ పని మేం మీచేత చేయించామని వాళ్ళకు చెప్పొచ్చు. మిమ్మల్ని వదిలేస్తారు!"

రోనాల్డు కాస్సేపు ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"ఆ డబ్బు ఎలా తీసుకురావాలో చెప్పండి."

"అది తర్వాత చెప్తాను. మీరు ఒప్పుకున్నట్లేగా?"

"యస్" అన్నాడు కాలగన్.

బాస్ విజిల్ వేశాడు. గజేంద్రన్ వేగంగా వచ్చాడు.

"అయన్ని గదిలోకి తీసుకుపో! ఆయనకూ, కుటుంబ సభ్యులకూ ఏ లోటూ రాకుండా చూడండి" అన్నాడు బాస్.

సోఫాలోంచి లేచాడు బాస్. గజేంద్రన్ వైపు సూటిగా చూశాడు.

"పదినిమిషాల్లో తిరిగొస్తాను" అని అతడు గబగబా బయటకు వెళ్ళిపోయాడు.

రోడ్డు లైట్లు వెలుగుతున్నాయి. కారును ఆపి అతడు దిగాడు. టెలిఫోన్ బూత్‌లోకి దూరి తలుపు మూశాడు. రిసీవర్ తీసి నంబరు తిప్పాడు. కాస్సేపట్లో వెంకన్నరాజా కంఠం వినపడింది. అతడు ఫోన్ దగ్గరే కూర్చున్నట్లు వున్నాడు!

"వెంకన్నరాజా స్పీకింగ్!"

"డబ్బు ఎప్పుడు ఇవ్వగలవు?"

"ఏ క్షణంలోనయినా యిస్తాను. పాక్ చేసి వుంది. పాకెట్ బరువుగా వుంటుంది."

"మిస్టర్ రాజా రెడీగా వుంచినందుకు సంతోషం. రాత్రి పన్నెండింటికి వాలస్ రోడ్డు పోస్టు బాక్స్ దగ్గర నిలబడు. ఒక అమెరికన్ అక్కడకు కార్లో వస్తాడు. డబ్బు అతడికిచ్చి నీ యింటికి వెళ్ళిపోయి విశ్రాంతిగా కూర్చో! నాలుగు లోపల నీ కూతురు నీ ఇంటికి వస్తుంది."

"అలాగే చేస్తాను."

"మరోసారి హెచ్చరిస్తున్నాను. ఆ అమెరికన్ని ఎవరేనా వెంటాడితే నీ కూతురు నీకు దక్కదు."

"అటువంటి పనులేవీ చెయ్యను. నా కూతురు నాకు ముఖ్యం. డబ్బు మళ్ళా గడించగలను."

"ఫైన్, గెట్ రెడీ" అని అతడు రిసీవర్ని పెట్టేశాడు.

కారులో కూర్చుని తలుపు మూశాడు. కారును వేగంగా రోనాల్డు కాలగన్ ఇంటివైపు పోనిచ్చాడు.

కాలగన్ వైపు అతడు సూటిగా చూశాడు. "మిస్టర్ రోనాల్డు మీరు చేయవలసింది చెప్తాను. జాగ్రత్తగా వినండి!"

"ప్రొసీడ్!"

"సరిగ్గా పన్నెండింటికి వాలెస్ రోడ్డువైపు కారులో వెళ్ళండి. రోడ్డువారగా పోస్టు బాక్సు వుంటుంది. అక్కడ ఒకతను నిలబడివుంటాడు. అతడు మీకు పెద్ద పాకెట్ ఇస్తాడు. అది కారులో పెట్టుకుని వెంటనే హోటల్ హైలెట్ కి రండి. రూం నంబరు 60కి వెళ్ళండి. అక్కడ మీకోసం మా మనిషి రెడీగా వుంటాడు. పాకెట్ అతడికి అందజేసి వచ్చేయండి. మీరు వచ్చేసరికి యీ ఇంట్లో మీ భార్యా, కూతురూ మాత్రం వుంటారు. అటుపైన మీ జీవితం మీది!" అన్నాడు బాస్.

"ఓ.కె. అలాగే చేస్తాను."

"మిస్టర్ రోనాల్డు, బయటకు వెళ్ళి మా గురించి ఎవరికేనా ఏదేనా చెప్తే మీ భార్యా, కూతురూ ఇక్కడ చిత్రవధ చేయబడ్తారు."

"అటువంటిదేదీ చెయ్యను" అన్నాడు రోనాల్డు.

బాస్ సోఫాలోంచి లేచి బయటకు నడిచాడు. గజేంద్రన్ కారు పక్కనే నిలబడ్డాడు.

"గజేంద్రన్, నేను హోటల్ హైలెట్ నుంచి ఫోన్

చేసి నీతో చెప్తాను. మీరు వెంటనే యీ యిల్లు వదిలి వెళ్ళిపోండి."

"ప్రమీలను ఏం చెయ్యడం?"

"శోనాల్డు కాలగన్ చాలా మంచి మనిషి. అత డామెను కారులో తీసుకెళ్ళి ఇంటిదగ్గర వదిలేస్తాడు" అన్నాడు బాస్.

"ఫైన్" అన్నాడు గజేంద్రన్.

బాసు తన కారును బయటకు పోనిచ్చాడు.

11

టెలిఫోన్‌లో మాట్లాడి రిసీవర్ పెట్టేశాక వెంకన్న రాజా మొహం ఆనందంతో మెరిసింది.

"రాజా భాయ్, ఎలా ఇవ్వాలి డబ్బు?" అడిగాడు వాలి.

"అదంతా మీకు ప్రస్తుతం చెప్పను. క్షమించండి!" అన్నాడు రాజా.

"నేను ఏ విధంగానూ మీ అమ్మాయికి ప్రమాదం రానివ్వనని హామీ ఇస్తున్నాను. అంతా నాతో చెప్పు!" అన్నాడు వాలి.

"సరిగ్గా పన్నెండింటికి నేను వాలెస్ రోడ్డులోవున్న పోస్టు బాక్సు దగ్గర నిలబడాలి. ఒక అమెరికన్ కారులో అక్కడికొస్తాడు. అతడికి పాకెట్ ఇచ్చి యింటికి వచ్చేస్తాను. నాలుగింటి లోపల అమ్మాయి ఇంటికి వచ్చేస్తుంది."

"గుడ్! డబ్బు పోయినా క్షేమంగా అమ్మాయి ఇక్కడకు తిరిగి వస్తుంది. సంతోషం" అన్నాడు వాలి.

వెంకన్నరాజా చేతికున్న వాచ్ వైపు వాలి విచిత్రంగా చూశాడు.

"ఆ వాచ్ చాలా బాగుంది. ఎక్కడ కొన్నావు ప్రశ్నించాడు వాలి.

అతడు వాచ్‌ని తీసి వాలి చేతిలో పెట్టాడు.

"అమెరికాలో కొన్నాను. చూడండి!" అన్నా

టెలిఫోన్ మ్రోగింది. వెంకన్నరాజా ఫోను దగ్గ వెళ్ళాడు.

"మీకు!" అన్నాడు వాలివైపు చూస్తూ.

వాచ్‌ని అతడికిచ్చేసి వాలి రిసీవర్ అందుకున్నా

"హలో, వాలి హియర్."

"గిరిని సార్."

"ఏదైనా తెలిసిందా?"

"ప్రమీల వెళ్ళిన టొయోటో కారు దొరికి ఎవరో దాన్ని మహాబలిపురంలో వదిలేశారు. నలు స్టూడెంట్లు ఆ కారును ఇక్కడ వదిలిపోతుంటే వాళ పట్టుకున్నాను. వాళ్ళ ఐడెంటీ కార్డులు చూసి లేశాను."

"గిరి, నువ్వు వెంటనే ఇక్కడకు రా! పదినిమిష రావాలి" అన్నాడు వాలి."

"వస్తున్నా" అన్నాడు గిరి.

12

రోడ్డు లైట్లు వెలుగుతున్నాయి. వాలెస్ వారగా వున్న పోస్టు బాక్స్ ముందు వెంకన్న నిలబడ్డాడు.

తన వాచ్ చూశాడు. పన్నెండు కావస్తోంది. గుండె వేగంగా కొట్టుకుంటోంది.

జన సంచారం లేదు. రాజా ఇటూ, అటూ న్నాడు.

కారు హెడ్‌లైట్ల కాంతి అతడిమీద పడింది. క్షణంలో కారొచ్చి అతడి పక్కనే ఆగింది.

డ్రయివర్ కిటికీలోంచి బయటకు చూసి కిందకు దిగాడు. అతడివైపు రాజా పరీక్షగా చూశాడు. వైట్ మేన్! అమెరికన్ కావచ్చు!

"ఇదో పాకెట్!" అన్నాడు రాజా.

బరువైన పాకెట్‌ను అతడు కారు వెనుక సీటుమీద పడేసి తలుపు మూశాడు. వేగంగా వెళ్ళి కారులో కూర్చున్నాడు. కారు దూసుకుపోయింది.

సమీపంలో వున్న తన కారువైపు నడిచాడు వెంకన్నరాజా.

దూసుకుపోయిన కారు టర్నింగులో ఆగింది.... ఒక వ్యక్తి చటుక్కున కారులో ఎక్కాడు. "అంతా సవ్యంగా జరిగింది. పాకెట్ వెనుక సీటుమీద వుంది" అన్నాడు డ్రయివ్ చేసే వ్యక్తి.

"ఫైన్!" అన్నాడు కారులో ఎక్కినతను.

* * *

హుషారుగా వెంకన్నరాజా హాల్లోకి వచ్చాడు. వాలి సోఫాలోంచి లేచి నిలబడ్డాడు.

"చూశారా వాలిగారూ! సరిగ్గా పన్నెండింటికి డబ్బు చెల్లించి పదిహేను నిమిషాల్లో ఇంటికి చేరుకున్నాను. ఇటుపైన నా కూతురు రాకకోసం ఎదురు చూస్తూ కూర్చోవచ్చు" అన్నాడతను.

"గుడ్, నువ్వు వచ్చాక అలా వెళ్ళాలని నేను చూస్తున్నాను" అన్నాడు వాలి.

"ఇటుపైన మీరు ఏంచేసినా నాకు బెంగలేదు. నా పని వాళ్ళతో చెప్పినట్లు చేశాను."

"రాజా భాయ్, నువ్వు కూర్చో! నేనలా వెళ్ళి వస్తాను" అని వాలి బయటకు నడిచాడు.

ఫియట్ కారును వాలి వేగంగా పోనిచ్చాడు. వాలెస్ రోడ్డు సమీపంలో మరో కారు పక్కనే వాలి కారు ఆపాడు. ఒక పెద్ద పాకెట్‌ను తెచ్చి గిరి ఫియట్ కారులో పెట్టాడు. గిరి కారులో కూర్చుని తలుపు మూశాడు. వాలి కారును పోనిచ్చాడు.

వాలెస్ రోడ్డు పోస్టు బాక్సుముందు వాలి దిగాడు. పాకెట్ తన పక్కనే వుంచుకున్నాడు. "గిరీ, కొంచెం ముందుకుపోయి కారాపు. ఆ కారు ఇక్కడికొచ్చి వెళ్ళి పోగానే కారులో రా!" అన్నాడు వాలి.

గిరి కారును వెనక్కు తిప్పి పోనిచ్చాడు.

వాలి వాచ్ చూశాడు. నల్లటి కళ్ళద్దాలను పెట్టుకున్నాడు. నోట్లో చుట్ట లేదు! వాలి రూపం కొంతవరకూ మారింది.

రోడ్డమ్మట ఏదో కారు వస్తోంది. కారు అతడి పక్కనే ఆగింది.

కారులోని వ్యక్తి కిందకు దిగలేదు.

"యూ దేర్, ఎనీ పాకెట్ ఫర్ మి?" అని అడిగాడు.

కొంచెం ముందుకు వెళ్ళి అతడి వంక చూశాడు. లోపల లైట్ వెలిగి ఆరిపోయింది. అమెరికన్!

పాకెట్‌ను వాలి కారులో పడేశాడు. తలుపు మూశాడు.

"యు కెన్ గో" అన్నాడు వాలి.

కారు వెళ్ళిపోయింది. కారు వెనుక లైట్లు కనిపిస్తున్నాయి.

సడన్ బ్రేక్‌తో ఫియట్ కారు పక్కనే ఆగింది. వాలి తొందరగా కారులో కూర్చుని తలుపు మూశాడు.

కారు ముందుకు దూసుకుపోయింది.

"గిరీ, ఫాలో దట్ కార్! మరీ దగ్గరగా వెళ్ళకు!" అన్నాడు వాలి.

* * *

హోటల్ పైలట్ కాంపౌండులో ఆ కారు ఆగింది. కొంచెం దూరంలో గిరి ఫియట్ కారును ఆపాడు.

"గిరీ, నువ్వు అతడిని వెంటాడు! నేను కొంచెం దూరంలో నేను వస్తాను" అన్నాడు వాలి.

గిరి హోటల్ వైపు వెళ్ళాడు. కొంచెం దూరంలో వాలి అతడి వెనకనే వెళ్ళాడు. పాకెట్ పట్టుకుని అమెరికన్ మేడమెట్లు ఎక్కుతున్నాడు. గిరి అతడిని వెంబడించాడు. హాల్లో నిలబడి నలువైపులా చూసి వాలి మెట్లెక్కాడు.

అమెరికన్ నడవమ్మట నడుస్తున్నాడు. టర్నింగులో గోడవారగా నిలబడి గిరి అతడిని గమనిస్తున్నాడు.

తలుపు తట్టి అమెరికన్ ఒక గదిలోకి వెళ్ళాడు— అప్పటికప్పుడే వాలి అతడి దగ్గరకు వచ్చాడు.

"ఎటు వెళ్ళాడు?"

"ఆ గదిలోకి!" అని గిరి నడవమ్మట వేగంగా వెళ్ళాడు.

అతడి వెనకనే పెద్ద అంగల్లో నడిచాడు వాలి.

"ఇదే గది!"

గది నంబర్ని చూశాడు వాలి. రూమ్ నంబర్ 60!

"లోపలకు వెళ్దామా?" అడిగాడు గిరి.

"వెళ్ళక తప్పదు" అన్నాడు వాలి.

"లోపల ఎక్కువమంది వున్నారేమో!"

"నీ దగ్గిర పిస్టల్ వుందా?" అడిగాడు వాలి.

"వుంది" అన్నాడు గిరి.

వాలి తలుపును తట్టాడు. ఎవ్వరూ తెరవలేదు. మళ్ళీ తట్టాడు.

తటాలున తలుపు తెరవబడింది. వాలి, గిరి అమాంతంగా లోపలకు దూరారు.

బాస్ చేతిలో పిస్టల్ వుంది. గిరి చేతిలో పిస్టల్ వుంది.

"చేతులెత్తండి! ముందుకొస్తే కాల్చేస్తాను!" అరిచాడు బాస్.

"నువ్వు చేతులెత్తు!" అరిచాడు గిరి.

గిరి పిస్టల్ చూసి అమెరికన్ గాభరాగా బాస్ పక్కకు జరిగాడు.

"డోంట్ వర్రీ!" అన్నాడు బాస్.

బాస్ ఎదురుగా వున్న వాలి గిరివైపు చూశాడు. వాళ్ళను గుర్తించగానే అతడి గుండె దడదడ కొట్టుకుంది.

"మీకేం కావాలి? ఈ గదిలోంచి వెళ్ళండి!" అరిచాడు బాస్.

"మిస్టర్, మేం కస్టమ్స్ ఆఫీసర్స్! ఆ పాకెట్‌లో ఏముందో చూడాలి! ఈ అమెరికన్ ఏదో మన దేశంలోకి స్మగుల్ చేస్తున్నాడు" అన్నాడు వాలి.

బాస్ పక్కనున్న అమెరికన్ వైపు తిరిగాడు. ఆ క్షణంలో వాలి చిరుతపులిలా ముందుకు దూకి చేతిలో పిస్టల్ని పైకి ఎగరగొట్టాడు.

బాస్ వెనక్కి జరగబోయాడు. కాని వాలి అతడిని

బలంగా పట్టుకున్నాడు.

అతడివైపు వాలి కోపంగా చూశాడు.

"బాస్టర్డ్, ప్రమీల ఎక్కడ?" గర్జించాడు వాలి.

అతడు మాట్లాడలేదు. అతడి చంపలు డప్పుల్లా మ్రోగాయి.

"రాస్కెల్ చెప్పు!"

"నాకు తెలియదు."

అతడి చేతుల్ని వెనక్కి లాగి పట్టుకుని కుడిచేత్తో మూతిమీద కొట్టాడు వాలి. అతడు బాధతో అర్చాడు. నోట్లోంచి రక్తం కారింది.

"చెప్పకపోతే తోలు వలిచేస్తాను" అర్చాడు వాలి.

"నన్ను మీరు ఏం చేసినా లాభంలేదు. ఇప్పుడు 12-30 అయింది. ఒంటిగంట లోపల నేను తిరిగిరాక పోతే మా వాళ్ళు ప్రమీలను నరికి చంపేస్తారు" అన్నా డతను.

"గిరీ, షూట్ హిమ్" అన్నాడు వాలి.

పిస్టల్ కొనను అతడి నుదురుమీద గిరి అదిమి పెట్టాడు. ట్రిగర్ వైపు అతడి వేళ్ళు కదిలాయి.

"నన్ను చంపకండి! చెప్తాను" అన్నాడతను.

"ప్రమీల ఎక్కడుందో చెప్పు!"

"ఇతని పేరు గోనాల్డు కాలగన్. ప్రమీల యితని ఇంట్లో వుంది."

"ఇతనితో నాకు సంబంధంలేదు. నా ఇంట్లో ఇతడి మనుషులు జొరబడి, నన్నూ, నా భార్యా పిల్లనీ ఒక గదిలో బంధించారు. నా భార్యనీ, కూతుర్నీ చంపు తానని బెదిరించి నన్నీ పాకెట్ మోసుకొచ్చి తనకిక్కడ

ఇమ్మన్నాడతను" అన్నాడు రోనాల్డు.

"రోనాల్డు ఇంట్లో నీ మనుషులు ఎందరు ఉన్నారు?"

"ఐదుగురున్నారు."

అతడిని వాలి ఫోన్ దగ్గరకు తీసుకెళ్ళాడు. రోనాల్డు తన ఇంటి నంబరు కావాలని హోటల్ ఆపరేటర్ కి చెప్పాడు.

"డబ్బు ముట్టిందని చెప్పు! వాళ్ళను వెంటనే వెళ్ళిపోమను! ప్రమీలను అక్కడే వుండమను" అన్నాడు వాలి.

కనెక్షన్ వచ్చింది. రోనాల్డు రిసీవర్ని అతడి చెవి దగ్గర పెట్టి పట్టుకున్నాడు.

"హాలో, నేను! డబ్బు ముట్టింది. మీరు వెంటనే వెళ్ళిపొండి! ప్రమీలను అక్కడే వుండమను" అన్నాడతను.

"గుడ్ బాస్, వెళ్ళిపోతాం" అన్నాడు గజేంద్రన్.

రోనాల్డు రిసీవర్ని పెట్టేశాడు. వాలి చుట్ట వెలిగించి గిరివైపు చూశాడు.

"గిరీ, ఇన్స్పెక్టర్ నాయర్ కి ఫోన్ చేసి వెంటనే ఇక్కడకు రమ్మను" అన్నాడు వాలి.

గిరి బయటకు పరుగెత్తాడు. వాలి అతడిని రోనాల్డుకు అప్పగించాడు. చుట్ట కాలుస్తూ ఎదురుగా నిలబడ్డాడు.

"నీ మనుషులు ఎక్కడకుపోతారు?"

"ఎవరెస్టు డ్రయ్‌క్లీనర్స్ కంపెనీని నేను నడుపుతున్నాను. పెద్ద భవనం.... అందరూ అక్కడుంటారు."

"నీ ముఠాలో ఎంతమంది వున్నారు?"

"ఆడా, మొగా మొత్తం ఇరవైమంది వున్నారు."

"రోనాల్డు యిక్కడికొచ్చిన కారు నంబరు, కొంత

కాలం క్రితం పల్మనేరు ప్రాంతంలో బస్ను దోచుకు పారిపోయిన ముఠా కారు నంబరులా వుంది. బస్సును రెయిడ్ చేసింది నీ మనుషులేనా?" అడిగాడు వాలి.

"అవును" అన్నాడతను.

గిరి, ఇన్స్పెక్టర్ నాయర్ డజన్ కాన్స్టేబుల్స్తో లోపలకు వచ్చారు.

"గిరీ, ఆ పాకెట్ను మన కారులో పెట్టి అక్కడ వుండు" అన్నాడు వాలి.

ఇన్స్పెక్టర్ నాయర్ వైపు చూశాడు వాలి.

"నాయర్ భాయ్, అరస్టు హిమ్! ఎవరెస్టు డ్రయ్ క్లీనర్స్ భవనంమీద దాడిచేసి అక్కడి వాళ్ళను అరస్టు చేయి! నైట్ ప్రయాణంచేసే బస్సులను రెయిడ్ చేసి దోచుకుంటున్న ముఠా అధిపతి ఇతను" అన్నాడు వాలి.

"వాలిగారూ, మీకు నా ధన్యవాదాలు" అన్నాడు ఇన్స్పెక్టర్.

వాలి, లోనాల్డు కాలిగన్ గదిలోంచి బయటకు నడిచారు.

• • •

వెంకన్నరాజా ఇంటిముందు ఫియట్ కారు ఆగింది. రాజా బయటకు పరుగెత్తుకొచ్చాడు. కారులోంచి దిగిన ప్రమీల నవ్వుతూ తండ్రిని కౌగలించుకుంది.

"రాజా భాయ్, నువ్వు మాకిచ్చిన పాకెట్ ఇది!" అన్నాడు వాలి.

వెంకన్నరాజా ఆశ్చర్యంగా వాలివైపు చూశాడు.

"మీకు నేను పాకెట్ ఇవ్వలేదే!" వాలి గంభీరంగా నవ్వాడు.

"రాజా భాయ్, నీ వాచ్‌ని అరగంట ముందుకు తిప్పాను. అది నీకు తెలియదు. నువ్వు పన్నెండు అనుకుంటూ 11-30కే వాలెస్ రోడ్డు పోస్టుబాక్స్ దగ్గర నిలబడ్డావు. నీముందు వచ్చి ఆగిన కారు నా ఫ్రెండ్ విలియమ్స్‌ది. అతడు ఆ పాకెట్‌ను నాకు అందించాడు. సరిగ్గా పన్నెండింటికి ఆ పాకెట్‌ను వాళ్ళ మనిషికిచ్చి, గిరీ నేనూ ఆ కారును వెంటాడాం!" అన్నాడు వాలి.

వెంకన్నరాజా అమాంతంగా వాలిని కౌగలించుకున్నాడు.

"వాలిగారూ, యు ఆర్ రియల్లీ గ్రేట్!" అన్నాడతను ఉద్రేకంతో.

—:స మా ప్తం:—